# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 17 డిసెంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 12


## ప్రజా సమస్యల నుంచి పారిపోతున్న కాంగ్రెస్

ఎంత తప్పించుకున్న కాంగ్రెస్ పాలనను ఎండగడతాం

బీఆర్ఎస్ నాయకులు జగదీశ్‌రెడ్డి



2



## బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి

# కోట్లాది రూపాయలు

### కాంగ్రెస్ పాలనలో ఒక్కరూపాయి కూడా ఇవ్వడం లేదు

- కాంగ్రెస్ నిర్లక్ష్యంతో కుంటుపడుతున్న గ్రామాలు, పట్టణాలు
- చిన్నచిన్న బిల్లులు చెల్లించటానికి కూడా కాంగ్రెస్ పేచీ
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పాలనలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చామని మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు అన్నారు. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వడం లేదని విమర్శించారు. గ్రామపంచాయతీలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణ పల్లెలకు పోతే చికన్ గున్యా వంటి వ్యాధులు వస్తాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థాయికి పరిస్థితి వెళ్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనినిబట్టి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు తెలిసిపోతున్నదని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో భాగంగా సర్పంచులకు పెండిరగ్ బిల్లులపై హరీశ్‌రావు ప్రశ్నలేవనెత్తారు. దీనికిగాను మంత్రి సీతక్క సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బిల్లులు రూ.691 కోట్లు పెండిరగ్‌లో ఉన్నాయని చెప్పారు. దీనిపై హరీశ్‌రావు మాట్లాడుతూ.. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు, కానీ చిన్న కాంట్రాక్టర్లకు సంవత్సరకాలం నుంచి 691 కోట్లు నిధులు మిగతా2లో

## గురుకులాల ఏర్పాటులో

# నిర్లక్ష్యం

### కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డ ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క బీసీ గురుకుల పాఠశాలను కూడా ఏర్పాటు చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కనీసం గురుకులాలను ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా ప్రభుత్వానికి లేకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేవలం19 బీసీ సంక్షేమ పాఠశాలలను మాత్రమే ఏర్పాటు చేసిందని తెలిపారు. కానీ పదేండ్లలో కేసీఆర్ 275 బీసీ పాఠశాలలను, 31 బీసీ డిగ్రీ కాలేజీలను, ప్రత్యేకంగా బీసీలకు రెండు వ్యవసాయ కాలేజీలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. బీసీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.14వేల కోట్లు విడుదల చేసిందని చెప్పారు. దీని ద్వారా 15 లక్షల విద్యార్థులకు లబ్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా కొత్త బీసీ గురుకులాలు ఏర్పాటు చేయలేకపోవడం బాధాకరమని అన్నారు.కేసీఆర్ హయాంలో 2230 బీసీ విద్యార్థులకు విదేశీ విద్య కింద రూ. 450 కోట్లు ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం విదేశీ విద్యకు ఎలాంటి ప్రోత్సహకాలు అందించలేదని చెప్పారు. ఎందుకు ఇంత ఆలస్యమవుతుందని కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీశారు. గురుకులాల్లో మెనూ మార్చామని చెబుతున్నారని.. కానీ ఇంకా స్కూల్స్‌లో ప్రారంభించలేదని అన్నారు. కొత్త మెనూను ఎప్పటి నుంచి ప్రారంభిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అయ్యాక రేవంత్ రెడ్డి నెలకు మిగతా4లో

## అప్పులపై ఆర్థిక మంత్రి

# తప్పుడు నివేదిక

బీఆర్ఎస్‌కు భంగం కలిగేలా

హక్కుల ఉల్లంఘన

మాజీ మంత్రి కేటీఆర్



2



## వచ్చే ఎన్నికల్లో బీజేపీకి

# ఓటేయొద్దు

ఢిల్లీ సీఎం అతిషి

# ప్రజా సమస్యల నుంచి పారిపోతున్న కాంగ్రెస్

- ఎంత తప్పించుకున్న కాంగ్రెస్ పాలనను ఎండగడతాం
- బీఆర్ఎస్ నాయకులు జగదీశ్‌రెడ్డి




**హైదరాబాద్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** ప్రజా సమస్యల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఎంత తప్పించుకున్నా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రజలపై పడిరదని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసిందని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ పేరుతో బడాబాబులకు దోచిపెట్టే కుట్రకు తెరతీసిందని ఆరోపించారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తోందని తెలిపారు. జైలులో ఉన్న లగచర్ల గిరిజన రైతులపై ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండెపోటు వచ్చిన రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లారని అన్నారు. లగచర్ల ఘటనపై చర్చకు కోరితే ప్రభుత్వం పారిపోయిందని తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ రాష్ట్ర ప్రభుత్వంలో భాగం కాదన్న విషయం గుర్తించాలని జగదీశ్ రెడ్డి సూచించారు. స్పీకర్ మా నోరు నొక్కుతున్నారని తిట్లు తిట్టేవారికే అవకాశం కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. లగచర్ల రైతుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తిపై ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలన నుంచి పారిపోతోందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.



## అప్పులపై ఆర్థిక మంత్రి తప్పుడు నివేదిక

- బీఆర్ఎస్‌కు భంగం కలిగేలా హక్కుల ఉల్లంఘన
- మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** తెలంగాణ అప్పులపై రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఉద్దేశపూర్తంగా తప్పుడు సమాచారం ఇచ్చారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించినందుకు సభా హక్కుల ఉల్లంఘటన నోటీసు ఇస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అప్పులపై ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవం అని 'హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్' పేరుతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల విడుదల చేసిన నివేదిక నిరూపించింది. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ.3,89,673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడిరచింది. అప్పులపై రాష్ట్ర ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చి గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించారు. అందువల్ల తెలంగాణ శాసనసభ కార్య విధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం భారత రాష్ట్ర సమితి శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తున్నామని ఎక్స్ వేదికగా కేటీఆర్ వెల్లడిరచారు.

## వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఒటేయొద్దు

- ఢిల్లీ సీఎం అతిషి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** వచ్చే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటేయొద్దని అక్కడి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అతిషి.. సల్వార్ కమీజ్, శాలువా, రూ.500 మీ ఐదేళ్ల అవసరాలను తీర్చలేవని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.



ఎన్నికలప్పుడు బీజేపీ ఇచ్చే వాటి కోసం ఆశపడొద్దని అతిషి సూచించారు. అర్వింద్ కేజ్రీవాల్ ఆలోచనల నుంచి వచ్చిన ఉచిత కరెంట్, ఉచిత తాగునీరు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మొహల్లా క్లినిక్‌లలో ఉచిత వైద్యం లాంటి మీ ఐదేళ్ల అవసరాలను తీర్చగలుగుతాయని చెప్పారు. ఢిల్లీలో పేదల కోసం పనిచేసే నాయకుడు అర్వింద్ కేజ్రీవాల్ ఒక్కరేనని అతిషి అన్నారు. కాబట్టి పేదలు బీజేపీ నాయకులతో చాలా జాగ్రత్తగా ఉండాలని అతిషి చెప్పారు. ఎందుకంటే బీజేపీ నాయకులు అభివృద్ధి పేరుతో పేదల ఆవాసాలను ధ్వంసం చేస్తారని, పేదల ఓట్లను తొలగిస్తారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికార ఆప్, ప్రతిపక్ష బీజేపీ నేతలు ఇప్పటి నుంచే వ్యూహాలకు పదును పెడుతున్నారు.

## బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, పట్టణ అభివృద్ధికి కోట్లాది రూపాయలు



(మొదటిపేజీ తరువాయి..)

ఇవ్వకుండా సర్పంచులు, ఎంపీటీసీలను ప్రభుత్వం గోస పెడుతున్నదని విమర్శించారు. చివరికి వారు గవర్నర్, మంత్రులను కలిసి మొరపెట్టుకున్నారని అయినా లాభం లేదని చలో అసెంబ్లీకి పిలుపునిస్తే వారిని అరెస్టు చేస్తున్నారని చెప్పారు. 'బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ పల్లెలు అద్భుతంగా కేసీఆర్ నాయకత్వంలో తీర్చిదిద్దబడ్డాయి. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చాం. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వకపోవడంతో ఈ సమస్య వచ్చింది. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీయల అవార్డులను ప్రకటిస్తే వాటిలో టాప్ 20లో 19 తెలంగాణ గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఆ రకంగా పల్లెలలను చేశాం. ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టరు, ట్యాంకరు, ట్రాలీ, నర్సరీ, డంప్‌యార్డ్, వైకుంఠధామం పెట్టి తెలంగాణ పల్లెలను దేశానికి ఆదర్శంగా నిలిపాం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదల కావడం లేదు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈజీఎస్ నిధులు, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను దారిమళ్లించారు. జీపీ జనరల్ ఫండ్స్.. వాళ్ల డబ్బులు వాళ్లు ఖర్చుపెట్టుకోవడానికి ఆర్థికశాఖ క్లియరెన్స్ ఇవ్వకపోవడంతో చెక్కులు పాసవకపోవడంతో నేడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. అప్పులు చేసి, బంగారం కుదవపెట్టి పనిచేస్తే బిల్లులు ఇవ్వరా? ఒక్క నవంబర్ నెలలో బడా కాంట్రాక్టర్లకు రూ.1200 కోట్ల బిల్లులు ఇచ్చారు. రూ.5 లక్షలు, రూ.10 లక్షల పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల బిల్లులను చెల్లించకుండా పగబట్టి, కక్షతో వారిని ఇబ్బంది పెడుతున్నారు. గ్రామ పంచాయతీలకు క్రమంతప్పకుండా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో తెలంగాణకు పోతే చికన్‌గున్యా వ్యాధులు వస్తున్నాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థితికి పరిస్థితి తీసుకొచ్చారు. దీనిని బట్టి పల్లెలను కాంగ్రెస్ సర్కార్ ఏవిధంగా నిర్లక్ష్యం చేసిందో అర్థమవుతుంది. ఇది మన రాష్ట్రానికే కాదు, మన దేశానికే అవమానం. మీ పాలన ఈ విధంగా ఉన్నది. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు దిగిపోయి తొమ్మిది నెలల్కెనా ఇంకా వారికి జీతాలు చెల్లించలేదు. ఒకటో తేదీన జీతాలిస్తున్నమని గొప్పగా చెబుతరు.. కానీ జెడ్పీ చైర్మెన్లకు జెడ్పీటీసీలు, ఎంపీటీలకు ఇంప్పటికీ వారికి మూడు నెలల జీతాలు పెండిరగ్‌లో ఉన్నాయి. వారికి స్పష్టమైన తేదీ చెప్పాలి. పంచాయతీ ఎన్నికలలోపు వారికి జీతాలు చెల్లించాలి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రాజీవ్‌గాంధీ తెచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం, గ్రామపంచాయతీలను బలోపేతం చేస్తామన్నరు. క్రమంతప్పకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. మాజీ సర్పంచులు, జెడ్పీటీసీలకు పింఛన్లు ఇస్తామన్నరు. అవేమీ చేయకుండా కనీసం జీతాలు కూడా ఇస్తాలేరు. వారి జీతాలు, పెండిరగ్ నిధులను ఎప్పటిలోగా క్లియర్ చేస్తరో స్పష్టంగా చెప్పాలని' హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాగా, సర్పంచుల పెండిరగ్ బిలులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

# అసెంబ్లీలో రైతుల అరెస్టులపై చర్చించాలి

- జైల్లో ఉండాల్సిన తప్పుడు రైతులు ఏం చేశారు
- పాడి కౌశిక్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** అసెంబ్లీలో చర్చించాల్సింది టూరిజంపై కాదని లగచర్లలో రైతులను అక్రమంగా అరెస్టు చేయడంపై చర్చించాలని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. లగచర్ల రైతులు చేసిన తప్పేంటని ప్రశ్నించారు. నెల రోజులుగా జైల్లో వేసేంత తప్పు అన్నదాతు ఏం చేశారని నిలదీశారు. గుండెపోటు వచ్చిన హీరా నాయక్‌ను బేడీలు వేసి దవాఖానకు తీసుకెళ్లారని మండిపడ్డారు. తద్వారా యావత్ తెలంగాణ రైతులను అవమానించారని చెప్పారు. లగచర్లలో జరిగిన టెర్రర్‌పై చర్చ జరగాలని వాయిదా తీర్మానం ఇచ్చామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌తో కలిసి ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. అదానీ, అల్లుడు, అన్నదమ్ముల కోసం రేవంత్ భూసేకరణ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం ఢల్లీ టూరిజం, జైలు టూరిజం తప్ప రాష్ట్రంలో ఏమీ లేదని విమర్శించారు. వెంటనే ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికలు వస్తే రేవంత్ పీడ వదలిపోతుందని రైతులు అనుకుంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రిపై 75 లక్షల మంది రైతులు ఆగ్రహంతో ఉన్నారన్నారు. అప్పులపై కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. ఆర్బీఐ హ్యాండ్ బుక్‌లో పేర్కొన్నదాని ప్రకారం తెలంగాణ అప్పు రూ.3 లక్షల 17 వేల కోట్లే. కానీ, అప్పు రూ.7 లక్షల కోట్లంటూ రాష్ట్ర ఆర్థిక మంత్రి అసెంబ్లీని తప్పుదోవ పట్టించారని చెప్పారు. మంత్రి భట్టి విక్రమార్కపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులిస్తామని వెల్లడిరచారు.



# విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**మల్లాపూర్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ప్రభుత్వం నుండి మంజూరు అయిన దుప్పట్లను సోమవారం మండల విద్యాశాఖాధికారి దామోదర్ రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను విధ్యర్దులు వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ప్రతిభతో 'తబలా వాయిద్యం విశ్వవ్యాప్తం'

- జాకీర్ హుస్సేన్‌కు ప్రధాని మోదీ సంతాపం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. భారత సంప్రదాయ సంగీతంలో విప్లవం తీసుకువచ్చిన ఓ జ్ఞానిగా ఉస్తాద్ జకీర్ హుస్సేన్‌ను గుర్తు చేసుకుంటామన్నారు. ప్రధాని మోదీ తన ట్విట్టర్‌లో స్పందిస్తూ.. లెజెండరీ మ్యాస్ట్రో జకీర్ హుస్సేన్ మృతి బాధకు గురి చేసిందన్నారు. తబలా వాయిద్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన సంగీత కళాకారుడు అని పేర్కొన్నారు. తన తబలా మ్యూజిక్‌తో లక్షలాది మంది అభిమానుల్ని ఆకట్టుకున్నట్లు చెప్పారు. భారతీయ క్లాసికల్ సంప్రదాయాలను.. గ్లోబల్ మ్యూజిక్ తో సమ్మిళితం చేసి.. సాంస్కృతిక ఐకమత్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. జాకీర్ హుస్సేన్ ఇచ్చిన ప్రదర్శనలు.. రసభరితమైన బాణీలు.. రాబోయే తరాలకు చెందిన మ్యూజిక్ లవర్స్‌ను ప్రేరేపిస్తూనే ఉంటాయన్నారు. జాకీర్ కుటుంబసభ్యులు, స్నేహితులు, ప్రపంచ సంగీత లోకానికి సంతాపం చెబుతున్నట్లు మోదీ తన ట్వీట్‌లో వెల్లడిరచారు.

# ట్రాక్టర్లతో ర్యాలీగా శంభూ బార్డర్ రైతులు

- వీడియో వైరల్





**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్‌లను నెరవేర్చాలంటూ రైతులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. పంజాబ్-హర్యానా మధ్యనున్న శంభూ బార్డర్‌లో రైతులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా భద్రతా బలగాలు అడ్డుకుంటుండటంతో.. వారు అక్కడే మకాం వేసి ఆందోళన చేస్తున్నారు. సోమవారం పంజాబ్ నుంచి రైతులు ర్యాలీగా ట్రాక్టర్‌లపై శంభూ బార్డర్‌కు బయలుదేరారు. ఈ నేపథ్యంలో భద్రతాబలగాలు శంభూ బార్డర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశాయి. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా బారికేడ్లను మరింత పెంచారు. పంటకు కనీస మద్ధతు ధర సహా పలు డిమాండ్‌ల పరిష్కారం కోసం రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్నారు. కానీ కేంద్ర సర్కారు మాత్రం వారి ఆందోళనను పట్టించుకోవడం లేదు. పైగా పోలీసులతో వారిపై దాడి చేయిస్తోంది. కాగా, కేంద్రం తీరుకు నిరసనగా ఈ నెల 18న పంజాబ్‌లో రైల్‌రోకో నిర్వహించనున్నట్లు రైతులు ఇప్పటికే హెచ్చరించారు.

# నెహ్రూ లేఖలను మాకు అప్పగించండి

- రాహుల్‌గాంధీకి కేంద్ర ప్రభ్వుతం లేఖ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రాసిన లేఖల విషయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది. నెహ్రూ రాసిన లేఖలను తిరిగి అప్పగించాలని ప్రధానమంత్రి సంగ్రహాలయం కోరింది. 2008లో ఆ లేఖలను సోనియా గాంధీ తీసుకెళ్లినట్లు పేర్కొంది. వాటిని తిరిగి అప్పగించే విషయంలో సహకరించాలని లేఖలో విజ్ఞప్తి చేసింది. చరిత్రక ప్రాముఖ్యత కలిగిన నెహ్రూ లేఖలను జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ 1971లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీకి అప్పగించింది. అయితే 2008లో యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆ లేఖలను సోనియా గాంధీకి పంపారు. అప్పటి నుంచి అవి సోనియా వద్దే ఉన్నాయి. ఆ లేఖలను తిరిగి అప్పగించాలని ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే ప్రధాన మంత్రి లైబ్రరీ కోరింది. దీనిపై స్పందించకపోవడంతో రాహుల్ గాంధీకి డిసెంబర్ 10న మరోసారి లేఖ రాసింది. కనీసం ఫొటో కాపీలు లేదా డిజిటల్ కాపీలైనా అందజేయాలని అందులో కోరింది.



# గురుకులాలంటేనే కేసీఆర్ గుర్తుకొస్తారు

- సమస్యలపై చర్చించాలంటే పారిపోతున్న కాంగ్రెస్
- కాంగ్రెస్ వద్ద సరైన లెక్కలు కూడా లేవు
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):**కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద స్కూళ్లపై సరైన లెక్కలు కూడా లేవని, స్కూళ్లలో జీరో ఎన్‌రోల్‌మెంట్‌పై చర్చించాలని కోరామని, విద్యాలయాలపై తమ ప్రశ్నను చర్చకు అనుమతించలేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురుకులాలు అంటే ఈ ప్రభుత్వానికి కేసీఆర్‌నే కనిపిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకులాల్లో 5 లక్షల మంది చదువుతున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో ఈ ఏడాది 2 లక్షల మంది తక్కువగా చేరారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. కేవలం 10 మంది విద్యార్థులున్న దాదాపు 4 వేల స్కూళ్లు ఉన్నాయని చెప్పారు. 10 మందికి లోపు విద్యార్థులున్న స్కూళ్ల టీచర్లను వేరే చోటికి బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. దాదాపు 6 వేల స్కూళ్లు మూసివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. కేసీఆర్ హయాంలో విద్యార్థులకు మార్నింగ్ బ్రేక్‌పాస్ట్ ఇచ్చామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ ఎత్తిసిందని అన్నారు. విషాహారం, కుక్క, పాముకాట్లతో గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై అసెంబ్లీలో బీఆర్ఎస్ అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం పారిపోయిందని అన్నారు. అటు అసెంబ్లీలో.. ఇటు బయట ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదని విమర్శించారు. మేం స్కూళ్లకు వెళ్లి చూస్తామంటే కూడా అనుమతించడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమైందని పేర్కొన్నారు. విద్యారంగానికి సంబంధించి కాంగ్రెస్ 20 హామీలు ఇచ్చిందని తెలిపారు. కానీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని చెప్పారు. మూసివేయాలని చూస్తున్న స్కూళ్లపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్షించాలని సూచించారు.

## గ్రూప్-2 రెండవ రోజు పరీక్ష ప్రశాంతం



**కోదాడ, డిసెంబర్ 16(నినాదం న్యూస్):** కోదాడలో గ్రూప్-2 రెండవ రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 19 సెంటర్లలో 7,887 మంది విద్యార్థులకు గాను ఉదయం 3,542 హాజరుకాగా 4338గైర్హాజరు అయ్యారు. సాయంత్రం 3,542 మంది హాజరు కాగా 4345 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు 144వ సెక్షన్ అమలుచేశారు.

# వికృత రూపం దాలుస్తున్న ఆదానీ, అంబానీల స్నేహం





- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**చౌటుప్పల్, డిసెంబర్ 16(నినాదం న్యూస్):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదాని,అంబానీలతో చేస్తున్న స్నేహం వికృత రూపం దాలుస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు.యాదాద్రి భువనగిరి జిల్లా తృతీయ మహాసభల సందర్భంగా సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎమ్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన ప్రతినిధుల సభకు హాజరైన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల కష్టార్జితంతో పోగేసిన సంపదను ఆదాని,అంబానీలకు దోచిపెట్టడం సరికాదన్నారు. సౌర విద్యుత్ ప్రాజెక్టుల కోసం విదేశాల్లో సేకరించిన70,80 వేలకోట్ల సంపదను లంచాల రూపకంగా ఏపీ ముఖ్యమంత్రి జగన్ కు రూ .17 వందల ఇచ్చినట్లు అమెరికా ప్రభుత్వం బయట పెట్టిందన్నారు.దీంతో తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆదాని ఇచ్చిన రూ.100 కోట్లు తిరిగి ఇవ్వడం సంతోషకరమైన అన్నారు.దావోస్ నగరంలో నిర్వహించిన జాయింట్ మీటింగ్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదాని,అంబానీలతో కుదుర్చుకున్న రూ.12400 ల కోట్ల సంగతి ఏంటో ప్రజల ముందు బహిర్గతం చేయాలన్నారు.జెమిలీ ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం దీన్ని సీపీఐ(ఎం) పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో జమిలి ఎన్నికల బిల్లు పెట్టనుందన్నారు.జమలి ఎన్నికలు ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీయడమే కాకుండా రాష్ట్రాల స్వయం శక్తిని బలహీన పరుస్తుందన్నారు. ఎన్నికల ఖర్చులు తగ్గకపోను మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. జమిలి ఎన్నికలు దేశ సంక్షేమానికి మంచివి కావన్నారు .ఒక రాష్ట్రంలో అవిశ్వాసంతో ప్రభుత్వం కూలిపోతే తిరిగి ఎన్నికలు నిర్వహించరా? అన్నారు.6 గ్యారంటీల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా ఉత్సవాలు చేయడం లో అర్థం లేదన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలయ్యాయో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే చెప్పుతున్న ప్రజాసామ్య పరిరక్షణ ఏడవ గ్యారంటీ అమలు చేయడం లేదన్నారు.హైడ్రా పేరుతో పేదల ఇండ్లకు కూల్చడం,రామగుండం అడవులు నరకడం, ప్రాజెక్టుల పేదల భూములు గుంజుకోవడం, గ్రూపు వన్ విద్యార్థుల అరెస్టు చేయడం ఆ ప్రజాస్వామ్యకం కాదా అని ప్రశ్నించారు.గత బీఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏమీ లేదన్నారు.ముఖ్యమంత్రిలు ఎక్కడికి పోతే అక్కడ సిపిఐ(ఎం) నాయకులన అరెస్టు చేయడంలో ఇద్దరూ ఒకటే అన్నారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసి పాలించాలని కోరారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడితే సిపిఐ(ఎం) చూస్తూ ఊరుకోదన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య,జూలకంటి రంగారెడ్డి,పోతినేని సుదర్శన్, బొంతల చంద్రారెడ్డి,జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మంగా నర్సింహులు,మాటూరు బాలరాజు,కల్లూరి మల్లేశం,దోనూరి నర్సిరెడ్డి,దాసరి పాండు,మేక అశోక్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, మండల కార్యదర్శి గంగాదేవీ సైదులు, కార్యదర్శి గోషిక కరుణాకర్,జిల్లా DYFI అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ,గడ్డం వెంకటేష్ మండల నాయకులు రాగిరు కిష్టయ్య, తడక మోహన్,చింతల సుదర్శన్,పల్లె శివకుమార్, బోదాస్ వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల ఏర్పాటులో నిర్లక్ష్యం..

(మొదటిపేజీ తరువాయి..)

రెండు మూడు సార్లు ఢిల్లీకి వెళ్లారని కవిత అన్నారు. ఢిల్లీకి వెళ్లి కేంద్రమంత్రులను కలిసిన రేవంత్ రెడ్డి.. జిల్లాకొకటి రావాల్సిన నవోదయ విద్యాలయాలను ఎన్ని సాధించారని ప్రశ్నించారు. వెనుకబడిన జిల్లాలకు నిధులు సాధించారా అని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూ అదనంగా ఎన్ని నిధులు తీసుకొచ్చారని ప్రశ్నించారు.



# లగచర్ల రైతుకు బేడీలపై చర్చకు బీఆర్ఎస్ పట్టు..

- శాసనసభ రేపటికి వాయిదా

**హైదరాబాద్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** లగచర్ల అంశంపై శాసనసభలో చర్చకు బీఆర్ఎస్ పట్టుబట్టింది. పర్యాటక శాఖపై కాకుండా లగచర్ల రైతుల బేడీల విషయంలో చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. చర్చకు అనుమతించాలని ప్లకార్డులు పట్టుకుని నిరసనలు తెలిపారు. ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. దోపిడీ రాజ్యం.. దొంగల రాజ్యం అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. విపక్ష సభ్యుల ఆందోళనతో శాసన సభను స్పీకర్ గడ్డం ప్రసాద్ రేపటికి వాయిదా వేశారు.



# బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ సమావేశం కాదు

- హరీశ్‌రావు ఎద్దేవా

**హైదరాబాద్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** బీఏసీ అంటే బిస్కట్ అండ్ చాయ్ సమావేశం కాదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కనీసం 15 రోజులు సభ నడపాలని బీఆర్‌ఎస్ తరఫున బీఏసీ మీటింగ్‌లో డిమాండ్ చేశామని తెలిపారు. కానీ ఎన్ని రోజులు సభ నడుపుతారో చెప్పకపోవడంతో సమావేశం నుంచి వాకౌట్ చేశామని స్పష్టం చేశారు. రేపు అసెంబ్లీలో లగచర్ల అంశంపై చర్చకు డిమాండ్ చేశామని హరీశ్‌రావు తెలిపారు. ఒక రోజు ప్రభుత్వానికి, మరొక రోజు విపక్షానికి అవకాశం ఇవ్వడం సంప్రదాయమని పేర్కొన్నారు. లగచర్ల అంశంపై చర్చకు పట్టుబట్టామని.. రైతులకు బేడీలు వేసిన అంశం తమకు చాలా కీలకమని బీఏసీలో తెలిపామని అన్నారు. కచ్చితంగా ఈ అంశంపై చర్చకు అవకాశం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశామని తెలిపారు. కానీ బీఏసీకి కేవలం సూచన చేసే అధికారం మాత్రమే ఉందని సీఎం వ్యాఖ్యానించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఏసీ చెప్పినట్టే సభ నడుస్తుందని వివరించామన్నారు. హౌస్ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరామని తెలిపారు.

బీఏసీపై తమ పార్టీ అభిప్రాయం తెలుసుకోకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారని స్పీకర్‌ను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు అడిగారని హరీశ్‌రావు తెలిపారు. ఎమ్మెల్యేల ప్రొటోకాల్ ఉల్లంఘనలపై స్పీకర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఇలాంటివి జరగకుండా చూసుకుంటామని తెలిపారని చెప్పారు. బీఏసీ లేకుండా సభలో బిల్లులు ప్రవేశపెట్టడంపైన అభ్యంతరం వ్యక్తం చేశామని అన్నారు. పుట్టిన రోజులు, పెళ్లిలు ఉన్నందుకు సభ వాయిదా వేయడంపైన అభ్యంతరం తెలిపామని పేర్కొన్నారు. కౌలు రైతులకు 12 వేల సాయం అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శాసన సభ వెలుపల ప్రకటన చేయడంపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసన సభలో ప్రతిరోజు జీరో అవర్ ఉండాలని డిమాండ్ చేశామని హరీశ్‌రావు తెలిపారు. తమ పార్టీకి ఉన్న సభ్యుల సంఖ్య మేరకు మాట్లాడే సమయం ఇవ్వాలని కోరామని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు టీషర్టులతో వస్తే అడ్డుకున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ టీషర్టులతో పార్లమెంటులోకి వెళ్లినప్పుడు.. మమ్మల్ని ఎలా ఆపుతారని ప్రశ్నించారు.



# కేటీఆర్‌తో సమావేశానికి తరలిరండి

- కాంగ్రెస్ అక్రమ అరెస్టులకు భయపడకండి
- గ్రామాల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకత చాలా ఉంది
- బీఆర్ఎస్ నాయకులు అవినాష్ రెడ్డి


**కొడంగల్, డిసెంబర్ 16(నినాదం న్యూస్)** మంగళవారం రోజు హైదరాబాద్ లో బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తో కొడంగల్ బిఆర్ ఎస్ నాయకుల సమావేశం ఉంటుందని, ఈకార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుండి బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బిఆర్ ఎస్ నాయకుడు పట్నం అవినాష్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కొడంగల్ పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన బిఆర్ ఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి రైతులకు అండగా నిలిచినందుకు,నరేందర్ రెడ్డి ని,లగచర్ల రైతులను అక్రమంగా కేసులు పెట్టి జైల్లో నిర్బంధించారనీ,దుయ్యబట్టారు. అతి త్వరలోనే నరేందర్ రెడ్డి తో సహా రైతులందరూ జైలు నుంచి బయటకు వస్తారని,కాంగ్రెస్ పార్టీ చేసే అరాచకాలకు, అక్రమ అరెస్టులకు బిఆర్ ఎస్ కార్యకర్తలెవరూ భయపడవద్దనీ, బిఆర్ ఎస్



పార్టీ మీకు అండగా ఉంటుందని, జైలులో ఉన్న రైతులందరినీ విడుదల చేయుటకు బిఆర్ ఎస్ పార్టీ లీగల్ సెల్ తరఫున న్యాయవాదులను ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో విపరీతమైన వ్యతిరేకత ఉందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ ఎక్కువ సీట్లు గెలుస్తుందని, ఎప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగిన బిఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. బిఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ అక్రమంగా కేసులు నమోదు చేసి జైల్లో నిర్భంధించిన నరేందర్ రెడ్డి ని, రైతులను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతుల చేతులకు బేడీలు వేసిన దుస్తితిని చూసి సిగ్గుపడుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, కోట్ల యాదగిరి,చాంద్ పాషా, గోపాల్, మధుసూధన్ రెడ్డి,బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సలీం, శాసం రామకృష్ణ,మహేందర్ రెడ్డి,శేరినారాయణ రెడ్డి,మధుసూధన్ యాదవ్,గుండుగారి తిరుపతయ్య, వాహబ్, కోట్ల మైపాల్ ముదిరాజ్, పకిరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెరిల్లా యోధుడు దర్గ్యా నాయక్ మృతి

**వరంగల్, డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామ శివారులోని జాటోత్ తండాకి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జాటోత్ దర్గ్యా నాయక్(107)సోమవారం సాయంత్రం మరణించారు. జాటోత్ దర్గ్యా నాయక్ మృతికి పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు, గ్రామస్థులు, తదితరులు ప్రగాఢ సానుభూతి తెలిపి, సంతాపం వ్యక్తం చేశారు.



**జననం..**

జాటోత్ దర్గ్యా నాయక్ 1918 మార్చి17 తెలంగాణ రాష్ట్రం, జనగామ జిల్లా, దేవరుప్పుల మండలంలోని ధరమాపూర్ పడమటి తాండలో జాటోత్ హము నాయక్, మంగిబాయి అను లంబాడీ గిరిజన దంపతులకు జన్మించాడు.ఇతను తుపాకీ కాల్చడం లో దిట్ట.గెరిల్లా దళ నాయకుడు. ఇతని అన్న కామ్రేడ్ జాటోత్ ఠాను నాయక్ ప్రముఖ కమ్యూనిస్టు పార్టీ దళ నాయకుడు.

కుటుంబ నేపథ్యం..

తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని ధర్మాపూర్ తాండాలో జాటోత్ హమునాయక్, మంగిబాయి దంపతులకు గిరిజన బంజారాలంబాడీ ఐదుగురు సంతానంలో దర్గ్యా నాయక్ అయిదో సంతానం. జోద్యానాయిక్, సోమ్లా నాయక్,సక్రు నాయక్, జాటోత్ ఠాను నాయక్, నలుగురు. కీషన్ నాయక్ దర్గ్యా నాయక్ కంటే చిన్నవారు. దర్గ్యా నాయక్ వదినమ్మ పేరు జాటోత్ ఫూలిబాయి విసునూరు దొరలపై కడవెండి కి చెందిన దొరసాని జానకమ్మ పై వీరత్వాన్ని ప్రదర్శించిన వీరనారి జోద్యా నాయక్ సతీమణి.వీరి బంధుమిత్రులు జాటోత్ రెడ్యా,అజ్మీర బలరామ్,అజ్మీర చంద్రునాయిక్,రాము నాయక్,బోడా గోల్యా నాయక్,థావ్రు నాయక్,ధారావత్ కీషన్ నాయక్, మొదలగు వారు ఆపత్కాల పరిస్థితిలో వీరి కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటు సహచరులుగా ఉండి సహాకరించే వారు.

**దొరలపై విజయం..**

నిజాం పాలన కాలంలో దొరలు, దేశ్‌ముఖ్‌లు, జాగీరుదారులు,జమిందారులు,పెట్టేళ్ళు పేదల భూములను అన్యాయంగా దురాక్రమణ చేసేవాళ్ళు,రైతులను తమ భూముల నుండి తరిమిమేసే వాళు ్ళ,పేదలతో వెట్టి చాకిరి చేయించేవాళ్ళు,ఆడవాళ్ళ మానాలను దోచే వాళ్ళు రకరకాల పన్నులతో ప్రజలను జలగల్లా పీడించే వాళ్ళు, ఎవరైనా ప్రశ్నించినా, పన్నులు కట్ట లేకపోయినా అత్యంత కరమైన నిర్భందాలను ప్రయోగించే వాళ్ళు, జాటోత్ దర్గ్యా నాయక్ తండ్రి హము నాయకత్వంలో 80 ఎకరాల అటవి భూమి సాగులోకి తీసుకొచ్చారు.ఆ భూముల్లో పంటలు బాగా పండటంలో ధరమాపూర్ వెలమ దొర పూసుకూరి రాఘవరావు,ఆ భూమి తన పంట భూమి అని వేధించడం మొదలు పెట్టాడు. భూమిని తన స్వాధీనం చేసుకోవచ్చని దాడి ప్రారంభించాడు.తన తండ్రి హము నాయకత్వంలో లంబాడీ లు ఏకమై,గుండాలను తరిమికొట్టారు. 1944లో రాఘవరావు విసునురు దేశ్ ముఖ్ రాంచంద్రారెడ్డి సహాయంతో లంబాడీలు పెద్ద సంఖ్యలో గుండాలను తరిమికొట్టి విజయం సాధించారు.

**త్యాగాల కుటుంబం**

జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధరమాపూర్ పడమటి తండా లోని జాటోత్ హము కుటుంబం త్యాగాలకు, ధైర్య సాహసాలకు నిదర్శనం కడివెండి గ్రామంలో నిజాం మిలటరీ కాల్పులు జరిపి దొడ్డి కొమరయ్య ను బలిగొన్నప్పుడు గ్రామ ప్రజలకు ఈ కుటుంబం మనోధైర్యం చెప్పి ,వాళ్ళందరిని కూడదీసి కదిలించింది ఈ జాటోత్ ఠాను నాయక్, జాటోత్ దర్గ్యా నారక్ కుటుంబమే.! విసునూరు దేశ్ ముఖ్ గుండాలు ఆ గ్రామం పై దాడి చేసినప్పుడు ఈ కుటుంబం ఇచ్చిన సాహసం, ధైర్యం,ప్రోత్సాహం అంతులేనిది. ఈ ఉత్సాహం వల్లనే ఆ గ్రామ ప్రజలు ఆ గుండాలకు తగిన శాస్తి చేశారు.ఈ కుటుంబ సభ్యులు ఆడ మగ అను భేదం లేకుండా ఐక్యంగా అందరు పోరాటంలో తమ వంతు పాత్ర పోషించారు.

**దర్గ్యానాయక్ పుస్తకం..**

తెలంగాణ పోరాట యోధుడు, గెరిల్లా దళ నాయకుడు కామ్రేడ్ జాటోత్ దర్గ్యా నాయక్ పోరాట పటిమను, జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాన్ని రచయిత జీలుకరా వెంకన్న రచించారు. బంజారా భీం దర్గ్యా నాయక్ పేరుతో తీసుకొచ్చారు.

# తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్న కాంగ్రెస్ సర్కార్



**పెద్దపల్లి, డిసెంబర్ 16.** నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షతో సాధించుకున్న తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ సర్కార్ దెబ్బతీస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధూకర్ అన్నారు. సోమవారం రామగిరి మండలం సెంటనరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మలిదశ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన గడ్డ రామగిరి గడ్డ అని, ఇక్కడి తెలంగాణ చౌక్ నుంచే సింగరేణి కార్మికులు ఉద్యమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎప్పుడు జేపీసీ పిలుపునిచ్చినా రామగిరి గడ్డ మీదనుంచే ఈ ప్రాంతానికి తెలంగాణ వాదాన్ని వినిపించారని ఆయన అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలనపై దృష్టి పెట్టకుండా పేర్లు,రూపాలను మార్చడంపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నాడని ఆయన విమర్శించారు. ఈనాడు తెలంగాణ వీరవనిత తెలంగాణ తల్లి రూపు మార్చి తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో రూపుదిద్దుతున్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం విడ్డూరంగా ఉందని, ఎవరైనా గొప్పగా తయారు చేయాలనే ఆలోచన చేస్తారే కానీ పాత పద్దతి అంటూ తల్లిని కూడా అలాగే చూపించడం సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌కే సాధ్యమైందన్నారు. ఆనాడు మలిదశ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన రామగిరి గడ్డపై తెలంగాణ వీర వనిత విగ్రహ ఆవిష్కరణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కల్వకుంట కవిత చేతుల మీదుగా త్వరలో విగ్రహ ఆవిష్కరణకు శంఖుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానప్పుడు ఒక తీరు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకతీరుగా వ్యవహరిస్తోందని, సింగరేణి కార్మికులనుసైతం వంచించి మోసం చేసిందన్నారు. సింగరేణి సంస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి ముందుకు నడుస్తోందన్నారు. ఒకప్పుడు మంథని ప్రాంతంలో జై తెలంగాణ అనేందుకు భయపడే వాళ్లని, అలాంటి ప్రాంతంలోనే ఆనాడు ఉద్యమ సమయంలో రూపుదిద్దుకున్న తెలంగాణ వీరవనిత, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరుగుతుందని, ఎమ్మెల్సీ కవితక్క చేతుల మీదుగా విగ్రహ ఏర్పాటుకు శంఖుస్థాపన కార్యక్రమానికి తెలంగాణవాదులు, సింగరేణి కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఒడియా కార్మికులకు
# పాత బట్టలు పంపిణీ

**పెద్దపల్లి డిసెంబర్ 16.**ఒడిస్సా కార్మికులకు పాత బట్టలను పంపిణీ చేయడం జరిగింది.. దయచేసి వార్త రూపంలో ప్రచురించగలరని మనవి చేయడమైనది..,పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని ఎల్ ఎం ఎన్ ఇటుక బట్టీలలో పెద్దపల్లి పట్టణానికి చెందిన టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజకుమార్, పనిచేస్తున్న కార్మికులకు అందజేశారు, నిత్యం మన ఇళ్లలో ఆన్లైన్లో ఎన్నో డబ్బులు వేచించి బట్టలు తీసుకోవడం జరుగుతుంది, కానీ ఒకానొక సందర్భంలో పాట్ సైజులు మనకన్నా చిన్నగా గాని పెద్దగా గాని రావచ్చు, అలాంటివి మరియు నిత్యం మన పిల్లలకు గానీ మన కుటుంబ సభ్యులకు గానీ వేసే బట్టలు చిన్నగా అయినవి ఉంటుంటాయి వాటిని ఇటికబట్టిలలో ఒడిస్సా కార్మికులు మరియు వారి పిల్లలు నివసిస్తూ ఉంటారు కాబట్టి వారికి డొనేట్ చేయడం చాలా మంచిదని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ అన్నారు, ఈ సందర్భంగా టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ సిటీ న్యూస్ తో మాట్లాడుతూ... ఈరోజు ఎల్ఎంఎన్ ఇతికబట్టిలలో బట్టలు డొనేట్ చేయడం చాలా ఆనందంగా ఉందని మీరు కూడా మీ ఇళ్లలో సైదులు మీకు సరిపోకుండా పక్కకు పడేస్తూ ఉంటారు అలా పడేయకుండా ఇలాంటి ఒడిస్సా కార్మికులకు డొనేట్ చేయడం చాలా బాగుంటుందని చాలా ఆనందాన్ని ఇస్తుందని అన్నారు, అదేవిధంగా పెద్దపల్లి మండలంలో గాని పట్టణంలో గాని ఎవరైనా దాతలు ఉండుంటే వారు కూడా ఇళ్లలో పక్కన పడేసిన బట్టలు ఇలాంటి కార్మికులకు ఇవ్వాలని ఎవరివద్దైన బట్లలె ఉంటేఒడిస్సా కార్మికులకు వారి పిల్లలకు ఇవ్వాలన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన
# గ్రూప్-2 పరీక్షలు



**కరీంనగర్ డిసెంబర్ 16:** జిల్లాలో ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 56 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లాలో 26,977 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా మొదటిరోజు 13,273 మంది హాజరయ్యారు. రెండో రోజు ఉదయం 12,930 మంది.. మధ్యాహ్నం 12,922 మంది పరీక్షలు రాశారు.తెల్లవారుజామున జెడ్పీ కార్యాలయంలో స్ట్రాంగ్ రూములో భద్రపరిచిన ప్రశ్నాపత్రాలను రూట్ల వారీగా పోలీసు బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు తరలించారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, స్ట్రాంగ్ రూమ్ ఇన్చార్జి పవన్ కుమార్, డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ విజయ్ కుమార్, ఆర్ఐ సురేష్ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్ సీలు తీశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్లు వరలక్ష్మి , సతీష్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కాళి చరణ్ తదితరులు పాల్గొన్నారు



# క్రిస్మస్ కార్నివాల్ ప్రారంభం..



**కరీంనగర్ డిసెంబర్ 16:** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో సోమవారం క్రిస్మస్ కార్నివాల్ ఏర్పాటు చేశారు. జిల్లాలోని కేజీబీవీల్లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ విభాగంలో శిక్షణ పొందిన విద్యార్థినులు తయారు చేసిన క్రిస్మస్ ట్రీ లు, న్యూఇయర్ గ్రీటింగ్ కార్డులు, డెకరేషన్ హౌస్ లు, డెకరేషన్ బంతులు, టిష్యూ పేపర్లు, శాంతక్లాజ్ లు, ఫ్లవెన్ బస్కెట్లను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్నివాల్ ను శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తయారుచేసిన వస్తువులను ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థినుల సృజనాత్మకతను ప్రశంసించారు.ఈ సందర్భంగా కార్నివాల్ లో ఉన్న వస్తువులను పలువురు కొనుగోలు చేశారు. ఐదు కేజీబీవీల విద్యార్థినులకు రూ.1500 ను ప్రోత్సాహక బహుమతిగా సమగ్ర శిక్షా ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ అందించారు. జోసెఫ్ అనే ఉపాధ్యాయుడు రూ.300 వెచ్చించి క్రిస్మస్ ట్రీని, సీపీఓ కొమరయ్య రూ. 200 తో పాటు ఇతరులు పలు వస్తువులను కొనుగోలు చేశారు.కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు.. జిల్లాలోని అన్ని కేజీబీవీల విద్యార్థినులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లో శిక్షణ ఇస్తున్నామని.. అందులో భాగంగా ఈ కార్నివాల్ ఏర్పాటు చేసినట్లు జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ కృపారాణి తెలిపారు.కార్నివాల్ ను సందర్శించి విద్యార్థినులు తయారుచేసిన వస్తువులను కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జనార్దన్ రావు, గంగాధర, చొప్పదండి, కరీంనగర్, తిమ్మాపూర్, చిగురుమామిడి కేజీబీవీల విద్యార్థినులు, ఒకేషనల్ ఇన్ స్ట్రక్టర్లు పద్మ, రజిత, కవిత, స్వప్న, షబానా, సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు

# సీఎం కప్ పోటీలతో వెలుగులోకి క్రీడాకారులు



**కరీంనగర్ డిసెంబర్ 16:** చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 పోటీలతో గ్రామీణ ప్రాంతాల్లోని మెరికల్ లాంటి ఎందరో క్రీడాకారులు వెలుగులోకి వస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో సోమవారం ప్రారంభమైన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందు ఆమె జ్యోతి ప్రజల చేసి, ఒలంపిక్ క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడాజ్యోతిని వెలిగించి, గాలిలో బెలూన్ లను వదిలిపెట్టి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి ప్రారంభించిన సీఎం కప్ పోటీలకు క్రీడాకారుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. క్రీడాకారులు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో జిల్లా జట్టు అద్వితీయ ప్రతిభ కనబరిచి చాంపియన్గా ఎదిగి జిల్లా పేరును నిలుపాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నదని అందులో భాగంగానే సీఎం కప్ క్రీడలను పంచాయితీ స్థాయి నుంచి నిర్వహించడం గర్వకారణమన్నారు. గ్రామం నుంచి ప్రపంచానికి విజేతల రూపకల్పన అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రీడలను నిర్వహిస్తుందన్నారు. త్వరలోనే క్రీడా రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు నూతన క్రీడా పాలసీని సైతం రూపొందిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, జూడో, బేస్ బాల్, అర్చరి పోటీల్లో తొలి రోజున నిర్వహించగా సుమారు 2000 మందికి పైగా క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో క్రీడలకు తలమానికంగా కరీంనగర్ జిల్లా నిలుస్తుందన్నారు. సీఎం కప్ క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్ రన్నింగ్ పోటీలను జండా ఊపి ప్రారంభించారు.

# యువతకు అతనొక చైతన్య దీప్తి!





**-విద్యార్థులకు మార్గదర్శకుడు.**
**-వందలాదిమంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించిన దార్శనికుడు..**
**-కార్పొరేట్ కళాశాలలగడీలు బద్దలు కొట్టిన ధైర్యశాలి...**
**-సామాజిక స్పృహ నిండుగా ఉన్న మానవతావాది**
**-నేడే బాణాల వెంకటరెడ్డి వర్ధంతి**

**కోదాడ ,డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** నీకోసం జీవిస్తే నీలోనే ఉంటావు ! జనం కోసం జీవిస్తే జనంలో ఉంటావు అని బి.ఆర్ అంబేద్కర్ అన్న మాటలను అక్షర సత్యం చేసిన ప్రముఖ విద్యావేత్త బాణాల వెంకటరెడ్డి. విప్లవ భావాలు పునికి పుచ్చుకొని, పెట్టుబడి దారులు పేద వర్గాలపై చేస్తున్న అణిచివేతను చూసి పెట్టుబడి వర్గాలపై, పెత్తందారులపై, ఎదురు తిరిగి నిలబడ్డాడు... ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని ప్రభుత్వ పనితీరును ఎండగట్టాడు... మారుమూల ప్రాంతాలకు కూడా విద్య వ్యవస్థను పటిష్టం చేయగలిగితే, అనేక మందికి విద్యను నేర్పించగలిగితే తాను అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని విద్యా వ్యవస్థలపై తన మార్గాన్ని మళ్ళించాడు. విద్యా వ్యవస్థలను స్థాపించి తక్కువ ఫీజులను ఆర్జించి, అనేక వందలాదిమంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించారు. తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుతున్న క్రమంలో అనుకొని మృత్యువు ఆయనను కబలించింది. కండ్ల ముందే విద్యా కుసుమ నేలరాలింది... ఆయన చేసిన సేవ, విద్యపై ఆయనకున్న మక్కువా కోదాడ పట్టణంలో ఇప్పటికీ ఎప్పటికీ యాది ఉంటుంది. ఆయన చూపిన మార్గం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది... ఆయనే బడుగు బలహీన వర్గాల గొంతుక బాణాల వెంకట్ రెడ్డి...

**మారుమూల పల్లెలో పుట్టి ...**

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాజారాం అనే ఒక కుగ్రామంలో పుట్టి చదువును ఆయుధంగా మరల్చి! విద్యా వ్యవస్థను నెలకొల్పి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాడు . ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోదాడ, హుజూర్ నగర్ ప్రాంతంలో పదిమంది కలిసిన చోట విద్యా వ్యవస్థ గురించి చర్చకు వస్తే వెంకట రెడ్డి పేరు చర్చించాల్సిందే, ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి తన ప్రజ్ఞ పాటవాలతో విద్యాసంస్థలను స్థాపించి తక్కువ ఫీజు తో ఎందరో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి జీవితాలకు ఉన్నత బాటలు ఏర్పరచిన గొప్ప విద్యావేత్త! ప్రైవేట్ కళాశాలపై నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం అణిచివేత ధోరణిని ప్రదర్శించింది. ఫీజు రీయంబర్సెంట్ ఇవ్వకుండా, ప్రైవేట్ కళాశాలలను మూసి వేసేలా కఠిన చట్టాలను అమలు చేయడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా తన గళాని వినిపించాడు. కోదాడ పట్టణం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఉద్యమాన్ని చేపట్టి ప్రభుత్వాన్ని ప్రశ్నించి చివరికి ప్రభుత్వం దిగివచ్చేలా చేశాడు. నాడు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలంటేనే భయపడే వారు. కానీ విప్లవ భావాలు కలిగిన వ్యక్తి, ఎవరికి తలవంచనే నేపథ్యం కలిగిన బాణాల వెంకటరెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాడు. నాటి జిల్లా మంత్రి బాణాల వెంకటరెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడంతో ఒకానొక దశలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాయి ఇబ్బంది అవుతుంది నీ పందా మార్చుకో అంటూ చురక అంటించిన ఎక్కడ బెదరలేదు అదరలేదు.... గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఐఐటి చదువులకు హైదరాబాద్ పట్టణానికి వెళ్లి లక్షల రూపాయల ఖర్చు చేస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ఉండడానికి గమనించి, కోదాడ పట్టణంలో హైదరాబాద్ తో సమానంగా ఐఐటిని స్థాపించాడు. తక్కువ ఫీజులను తీసుకొని ఇతర రాష్ట్రాల నుండి ఎక్కువ డబ్బులు చెల్లించి ఉపాధ్యాయులను తీసుకువచ్చే మంచి విద్యను అందించారు. మంచిర్యాంకులు సాధించి కోదాడ పట్టణానికి తాను స్థాపించిన రేస్ కళాశాల జాతీయస్థాయిలోనే తలమానికంగా నిలిచేలా చేశాడు... అనేకమంది పట్టణ నిరుద్యోగులకు తన కళాశాలలో ఉపాధి కల్పించి ఆసరాగా నిలబడ్డాడు. సంపాదన కోసం కళాశాలలను ఏర్పాటు చేయకుండా , వందలాదిమంది విద్యార్థులకు ఉచిత విద్యను అందించి, అనేక సేవా కార్యక్రమాలను కొనసాగించి, పేద వర్గాల బాంధవుడిగా, కోదాడ పట్టణంలో చిరస్థాయిగా నిలబడ్డ, బాణాల వెంకటరెడ్డి దూరమై ఎనిమిదేండ్లు గడిచిన, ఇప్పటికీ ఎప్పటికీ ఆయన చిరస్మరణీయుడే....

# పార్టీని బలోపేతం చేయడానికి బూత్ కమిటీల నియామకం



**చౌటుప్పల్ డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** బూత్ కమిటీల నియామకం ద్వారా బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని ఎల్లంబావి గ్రామంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కైరం కొండ అశోక్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కంది లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 64వ బూత్ కమిటీ అధ్యక్షుని ఎన్నుకున్నారు. 64వ బూత్ అధ్యక్షులుగా కొంగరి వేణు కుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... గ్రామాలలో పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు కొనసాగాలని తెలిపారు. అధ్యక్షులుగా కొంగరి వేణు కుమార్,కార్యదర్శిగా పన్నాల యుగేందర్ రెడ్డి, లాబర్ది ప్రముఖ్ గా తాటి శివ శంకర్ వాట్సాప్ గ్రూప్ ఇంచార్జి గా కంకల భాస్కర్ మన్ కి బాత్ కర్నాటి విష్ణు బి యల్ ఏ గా పిల్లలమర్రి శ్రీనివాస్ సభ్యులుగా బాలం రాజ శేఖర్,సుర్కంటి సంజీవ రెడ్డి, దుద్యాల విద్యాసాగర్,కంకల మహేష్, పన్నాల ప్రశాంతి, జల్లా కళ్యాణి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కంది దాన్ రెడ్డి మాజీ అధ్యక్షులు పొట్టబత్తిని బాలరత్నం,గుర్రం భాస్కర్ రెడ్డి,జల్ల శోభన్,కంది కృష్ణా రెడ్డిపాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక్క అభివృద్ధి పని జరగలేదు

**-మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**



**కరీంనగర్, డిసెంబర్ 16(నినాదం న్యూస్):**
మానకొండూర్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి పనీ జరగలేదని, కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చి అభివృద్ధి జరిగిందని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## బేకరీ యూనియన్ డివిజన్ అధ్యక్షులుగా ఎలగందుల రాజు ఎన్నిక

**నర్సంపేట డిసెంబరు 16 (నినాదం న్యూస్ ) :**



నర్సంపేట డివిజన్ బేకరీ యూనియన్ అసోసియేషన్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బేకరీ యూనియన్ డివిజన్ అధ్యక్షులుగా ఎలగందుల రాజు (బేకర్స్ డన్ బేకరీ)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గొడిశాల అనిల్ (మహాలక్ష్మి బేకరీ) కోశాధికారిగా ఎండి ఆఫ్తాబ్ (సోనా బేకరీ)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ డివిజన్ లో గల 23 బేకరీ షాపులు యూనియన్ అసోసియేషన్ లో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. వ్యాపార పరంగా యూనియన్ లో ఎలాంటి సమస్యలు వచ్చిన తన వంతుగా శాయ శక్తుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.డివిజన్లోని బేకరీ యజమానులు షాకీర్ కాంతారాజ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**చింతపల్లి, డిసెంబర్ 16 ( నినాదం న్యూస్):** పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర సిపిఐ నాయకులు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. మండలంలోని పీకే మల్లెపల్లి గ్రామంలో మిడిదొడ్డి రామకృష్ణ అధ్యక్షతన సోమవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు వివిధ పార్టీల నుంచి సిపిఐ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, కార్యవర్గ సభ్యులు వేముల బుచ్చయ్య , మల్లోజు శేఖరా చారి, నాయకులు పోలే లాలయ్య ,అయితపాక మల్లయ్య, ముచ్చర్ల పర్వతాలు, బాడిగ లక్ష్మమ్మ, గనిపల్లి విజయ్, ఐతపాక కిరణ్, పోలే ప్రవీణ్, పోలే శివ, జెల్ల గోపాల్, కేశగోని వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**చౌటుప్పల్ డిసెంబర్ 16 (నినాదం న్యూస్ ):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం ఎనిమిదో వార్డులో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నూతనంగా మంజూరైన 63 కెవిఎ సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెండి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమంలో సహకారం తోడ్పడుతున్న మునుగోడు సాహసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికికృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకులు ఇంద్రసేనారెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ సతీష్ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు, ఎండి బాబా షరీఫ్, గౌడ్, పాశం సంజయ్ బాబు,గుండెబోయిన రవికుమార్, పాశం శ్రీను, జాజుల గణేష్ లందగిరి యాదయ్య గోపనబోయిన మహేష్ గుండెబోయిన ఐలయ్య ఆకుల యాదిరెడ్డి బాలరాజు కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు







**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఎట్టకేలకు ప్రభుత్వ కార్యాలయ భవనాలకు మోక్షం లభించింది. రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ కార్యాలయ భవనాలు శిథిలావస్తకు చేరుకోగా మరికొన్ని కార్యాలయాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్రంలో పంచాయతీరాజ్ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో పంచాయతీరాజ్ శాఖ భవనాల నిర్మాణానికి రూ.15.75 కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 6 మండల పరిషత్ కార్యాలయాలకు రూ.9 కోట్లు, మిగిలిన రూ.6.75 కోట్లు ఇతర భవన సముదాయాల కోసం కేటాయించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 223 కొత్త పంచాయతీల భవనాల నిర్మాణాలకు పరిపాలనా అనుమతులు లభించాయి. అయితే, ఎన్ఆర్ ఈజీఎస్, స్టేట్ ఫైనాన్స్ నిధులతో కొత్త పంచాయతీ భవనాల నిర్మాణాలు చేపట్టనున్నారు.

**రూ.9 కోట్లతో ఆరు మండల ఆఫీసులు...**

రాష్ట్రంలోని పంచాయతీరాజ్ శాఖ భవన సముదాయాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.15.75 కోట్లు మంజూరు చేసింది. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల పరిషత్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.1.50 కోట్లు, జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ మండలం వేలేరుకు రూ.1.50 కోట్లు, మహబూబాబాద్ జిల్లా గంగారంలో మండల కార్యాలయ భవన సముదాయానికి రూ.1.50 కోట్లు, మంగపేట, వాజేడు, కన్నాయిగూడెం మండల కార్యాలయాల కోసం ఒక్కొక్క భవనానికి రూ.1.50 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేసింది. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పీఆర్ సర్కిల్ కార్యాలయం వద్ద గోదాం నిర్మాణానికి రూ.25 లక్షలు, యాదగిరిగుట్ట జిల్లా మోత్కురులో గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.20 లక్షలు, ఉప్పల్ లో ఎస్ఈ కార్యాలయ నిర్మాణానికి రూ.2 కోట్లు, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో డివిజనల్ కార్యాలయ భవన సముదాయ నిర్మాణానికి రూ.60 లక్షలు, ములుగు జిల్లా గోవిందరావుపేట, వెంకటాపురంలో సబ్ డివిజన్ కార్యాలయ సముదాయ నిర్మాణానికి రూ.1.20 కోట్లు, ములుగు ఎస్ఈ కార్యాలయ భవనానికి రూ.2.50 కోట్లు మంజూరు చేసింది. ఈ భవన నిర్మాణాలను వెంటనే చేట్టాలని ఆదేశాలు జారీ చేసింది.

**కొత్త పంచాయతీల భవనాలకు పరిపాలనా అనుమతులు....**

రాష్ట్ర వ్యాప్తంగా 223 పంచాయతీలకు కొత్త కార్యాలయాల భవనాల కోసం పాలనాపరమైన అనుమతులు లభించాయి. ఎన్ఆర్ ఈజీఎస్, స్టేట్ ఫైనాన్స్ నిధులతో ఈ భవన నిర్మాణాలు చేపట్టనున్నారు. ప్రభుత్వం ఒక్కొక్క పంచాయతీ భవనానికి రూ.20 లక్షలు కేటాయిస్తున్నది. ఇవి మార్చిలో గ్రౌండింగ్ అవుతాయి. రాష్ట్రంలో అన్ని పంచాయతీ భవనాలను ఒకే డిజైన్ లో నిర్మించేలా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ కసరత్తు చేస్తున్నది. కాగా, ఇప్పటికే 'పనుల జాతర' కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో పంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. జిల్లాల వారీగా మంజూరైన పంచాయతీ భవనాల వివరాలు ఇలా ఉన్నాయి.. ఆదిలాబాద్ జిల్లాకు 5, భద్రాద్రికి 5, హనుమకొండకు 3, జగిత్యాలకు 2, జనగామకు 2, జయశంకర్ భూపాలపల్లికి 7, కామారెడ్డికి 9, కరీంనగర్ కు 10, ఆసిఫాబాద్ కొమ్రంభీం జిల్లాకు 1, మహబూబాబాద్ కు29, మహబూబ్నగర్ కు1, మెదక్ కు26, మేడ్చల్ మల్కాజిగిరికి 1, నాగర్ కర్నూల్ కు3, నల్గొండకు24, నిర్మల్ కు 4, నిజామాబాద్ కు15, పెద్దపల్లికి 2, రాజన్న సిరిసిల్లకు 5, రంగారెడ్డికి 2, సంగారెడ్డికి 12, సిద్దిపేటకు 15, సూర్యాపేటకు 11, వికారాబాద్ కు18, వనపర్తికి 7, వరంగల్ కు2, యాదగిరిగుట్ట జిల్లాలో 7 పంచాయతీల్లో కార్యాలయాల నిర్మాణానికి అనుమతులు వచ్చాయి.

# రక్తదానం ప్రాణదానంతో సమానం





**చౌటుప్పల్ డిసెంబర్ 16(నినాదం న్యూస్ ):** రక్తదానం ప్రాణదానంతో సమానమని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు.సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం 7 ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని...ప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురౌతున్నారని, తలసేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.ప్రతి రక్తపు బొట్టు విలువైనదని, ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు గానీ రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే పొందవచ్చన్నారు. రక్త దానంపై అపోహలు వీడాలన్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, కౌన్సిలర్ యండి.బాబా షరీఫ్, కొయ్యడ సైదులు, కాంగ్రెస్ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, షాదిఖాన చైర్మన్ ఎండీ కరీం, మాజీ సర్పంచి పాశం సంజయ్ బాబు, కంచరకుంట్ల రాంరెడ్డి పాల్గొన్నారు.. అలాగే ఈ రక్త దాన శిబిరంలో స్వచ్ఛందంగా 100 కి పైగా మంది రక్త దానం చేయడం జరిగింది.. ప్రతి రక్త ధాతని అభినందించారు. ఇందులో ట్రస్ట్ సభ్యులు మురళి బోదుల , రిజ్జు, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..

## పల్లె చుక్కయ్య ను పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి



**-కోదాడ/అనంతగిరి,డిసెంబర్ 16 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అనంతగిరి మండలం వెంకట్రాపురం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె చుక్కయ్యను కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఇటీవల కాలుకు చికిత్స కావడంతో, వారి కుటుంబాన్ని పరామర్శించి, ఖర్చుల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హామీ ఇవ్వమన్నట్లుగా చుక్కయ్యకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే సహకారం, చొరవతో భవిష్యత్తులో పార్టీ పరంగా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మాజీ సర్పంచ్ వేదాంత రావు, వెంకన్న ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కనగాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## రుణమాఫీ చేయించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి

**ఇబ్రహీంపట్నం డిసెంబర్(16 ):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్శకొండ గ్రామానికి చెందిన రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి లో మా యొక్క క్రాప్ లోన్ రెండు లక్షల రూపాయల పై చిలుకు ఉన్నందున మాకు మాపి కాలేదు ఇంకా ఒకే ఇంట్లో భార్యకు 90వేలు భర్తకు 1,30 వేలు ఉన్న కూడా రుణం మాపి కాలేదని చాలామంది రైతులకు మాపి కాలేదని కావున మా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి మా క్రాప్ లోన్ మాపి అయ్యేలా చూడాలని వినతిపత్రం ద్వారా సమర్పించారు ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఏపీ వ్యాప్తంగా లక్షల్లో

# ఆధార్ లేని చిన్నారులు

### - దాదాపు 12లక్షల మంది చిన్నారుల గుర్తింపు - నేటి నుంచి అంగన్‌వాడీల్లో ఆధార్ క్యాంపులు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద సంఖ్యలో చిన్నారులకు ఆధార్ కార్డులు లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో డిసెంబర్ 3, 4 వారాల్లో ఇందుకోసం స్పెషల్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆధార్ కార్డులు లేని చిన్నారులు అందరికి నమోదు చేసేందుకు డిసెంబర్ 17 నుంచి రెండు వారాల పాటు ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఏపీలో ఆధార్ నమోదు కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపులతో పూర్తి స్థాయి ఫలితాలు రాకపోవడంతో మరికొన్ని రోజుల పాటు గ్రామ, వార్డు సచివాలయాల్లో క్యాంపులను కొనసాగించాలని నిర్ణయించారు. ఈ ఏడాది నవంబర్‌లో నిర్వహించిన క్యాంపుల్లో కొందరి వివరాలను నమోదు చేశారు. ఈ క్యాంపుల తర్వాత కూడా మరో 12లక్షల మందికి ఆధార్ కార్డులు లేవని తెలియడంతో పూర్తి స్థాయిలో ఆధార్ నమోదు పూర్తి చేయాలని నిర్ణయించారు.డిసెంబర్ 17వ తేదీ మంగళవారం నుంచి 20వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా క్యాంపుల్ని సచివాలయాల పరిధిలో నిర్వహిస్తారు. డిసెంబర్ 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మరోసారి అంగన్ వాడీ కేంద్రాల్లో ఆధార్ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరిని ఆధార్ పరిధిలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాలకు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్‌లో నిర్వహించిన క్యాంపుల్లో కేవలం 64,441మందిని మాత్రమే నమోదు చేశారు. ఇంకా దాదాపు 11లక్షల మంది ఆధార్‌కు దూరంగా ఉన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఆధార్ నమోదు క్యాంపుల్ని అంగన్ వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తారు. ఆధార్ నమోదు క్యాంపుల కోసం ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహిస్తున్నందున సిబ్బందికి అదనపు విధుల విషయంలో మినహాయింపు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన వారి నుంచి ఆరేళ్ల లోపు వయసున్న ప్రతి ఒక్కరిని ఆధార్ నమోదు చేయాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పంచాయితీ సెక్రటరీ గ్రేడ్ 6, డిజిటల్ అసిస్టెంట్లను ఆధార్ క్యాంపులకు కేటాయించాలని సూచించారు.జిల్లాల వారీగా చూస్తే కర్నూలులో 10694, ప్రకాశంలో 82369, అనంతపురంలో 75287, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 72259, తిరుపతిలో 63,381, ఎస్పీఎస్సార్ నెల్లూరులో 62,847, పల్నాడులో 52,407, తూర్పు గోదావరిలో 49,189, ఏలూరులో 43,524, శ్రీ సత్యసాయిలో 43,355, శ్రీకాకుళంలో 38,321, వైఎస్సార్ జిల్లాలో 38,547, ఎన్టీఆర్ జిల్లాలో 36,577, గుంటూరులో 36,321, నంద్యాలలో 34,660, అనకాపల్లిలో 31,422, కృష్ణాలో 31,421, బాపట్లలో 31,386, అన్నమయ్యలో 28,528, కోనసీమలో 27,452, పార్వతీపురంలో 26,139, చిత్తూరులో 27,859, విజయనగరంలో 25,666, పశ్చిమలో 25,423, విశాఖలో 18,990మంది ఆధార్ కార్డులు లేవని గుర్తించారు.




## శ్రీశైలంలో ఘనంగా స్వర్ణరథోత్సవం

### మల్లికార్జున స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**శ్రీశైలం:** నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా లోకకళ్యాణార్థం శ్రీస్వామి అమ్మవారికి దేవస్థానం ఈవో శ్రీనివాసరావు స్వర్ణరథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిం చారు. అరుద్ర నక్షత్రం సందర్భంగా వేకువజామునే శ్రీమల్లికార్జున స్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణరథో త్సవంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారికి అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేసి కర్పూర హారతులిచ్చారు. స్వర్ణరథాన్ని ఆలయ మాడవీధులలో రాజగోపురం, హరిహరరాయ గోపురం, బ్రహ్మానందరాయ గోపురం, శివాజీ గోపురం మీదుగా మాడవీధులలో భక్తుల కోలాహలం నడుమ కోలాటాలు, గిరిజనుల నృత్యాలు మేళతాళాలతో వైభవంగా జరిగింది. స్వర్ణరథోత్సవంలో వందలాదిగా స్థానికులు, భక్తులు తరలివచ్చి స్వర్ణరథోత్సవం తిలకించారు. స్వర్ణరథంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారు మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. అయితే ప్రతీమాసం ఆరుద్ర నక్షత్రం రోజు ఈ స్వర్ణరథోత్సవాన్ని నిర్వహిస్తామని ఈవో శ్రీనివాసరావు తెలిపారు.



# పెరుగుతున్న విడాకుల కేసులు

అవును మీరు విన్నది నిజమే దేశంలో రోజు రోజు విడాకుల కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి, మారుతున్న సమాజానికి అనుకూలంగా నేడు ఉన్న యువత ఉండలేక విడాకులు తీసుకునే పరిస్థితులు వచ్చాయి, ఎందుకు ఈ పరిస్థితి వస్తుంది? మన భారత్ వివాహ వ్యవస్థ ఎటు పయనిస్తుందో అర్థం కావటం లేదు? భారత దేశం లో కరోనా తరువాత చూస్తే విపరీతంగా విడాకులు కేసులు దేశ వ్యాప్తంగా గణనీయంగా పెరిగి పోతున్నాయి. కరోనా తరువాత చూస్తే దాదాపు 1.36 మిలియన్ల ప్రజలు విడాకులు తీసుకువడం జరిగింది, అది 0.24 పెళ్లి అయిన కుటుంబాలకు సమానంగా ఉంది చెప్పాలి, అయితే అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువ విడాకులు తీసుకునే అవకాశం ఎక్కువ గా ఉన్నది అని చెప్పాలి, దేశంలో చూస్తే ఈశాన్య రాష్ట్రాల్లో గమనిస్తే అందులో మిజోరం రాష్ట్రం లో విడాకులు తీసుకునే శాతం (4.08) ఎక్కువగా కనిపిస్తుంది, గుజరాత్ కూడా ముందు వరుసలోనే ఉన్నది, ఇలా వివిధ రాష్ట్రాల్లో వివిధ రకాలుగా ఉన్నాయి.

**బలమైన వివాహ వ్యవస్థ:** నిజానికి చూస్తే ప్రపంచంలో ఎక్కడ లేని గొప్ప వివాహ వ్యవస్థ మన దేశంలో ఉంటుంది, ప్రపంచంలో చాలా దేశాల ప్రజలు మన దేశ వివాహ వ్యవస్థ ను మెచ్చుకుంటారు, అయితే మన దేశంలో 1955 హిందూ వివాహ చట్టం తీసుకురావటం జరిగింది, అయితే వివాహం చేసుకోవడానికి, మరియు విడిపోవడానికి గల అన్నీ అంశాలు వివాహానికి సంబంధించిన అన్ని విషయాలు చట్టం లో పొందు పరచటం జరిగింది, అదే విధంగా వివాహం విడిపోవడానికి చాలా కారణాలు అనేకంగా ఉన్నాయి, అయితే భారత్ లో విడాకులు అనేది చాలా పెద్ద సమస్యగా భావించాలి, ఇవి కోర్టులలో వెంటనే పరిష్కారం అయ్యే అవకాశాలు సరిగ్గా ఉండవు, ఏళ్లకు ఏళ్లు తిరగాల్సిన అవసరం ఉంది.

**విడిపోవడానికి గల కారణాలు:** వాస్తవానికి 100 అబద్దాలు అది ఒక పెళ్లి చేయాలని అంటారు కానీ విడాకులు తీసుకోవడానికి కూడా చాలా కారణాలు ఉంటాయి, అయితే ముఖ్యంగా మన దగ్గర చూస్తే 1.గృహహింస అనే కారణం వల్ల చాలా వరకు విడాకులు తీసుకోవడం జరుగుతుంది, ఎందుకంటే అమ్మాయి అత్తవారింట్లో భర్త వల్ల కానీ వల్ల అత్త మామ వల్ల కానీ ఇబ్బందులు పడుతుంటే అది తట్టుకోలేక ఇంట్లో మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయి అలాంటప్పుడు విడాకులు తీసుకోవడం కూడా అది ఒక కారణం గా చెప్పవచ్చు, ఇటీవల కాలంలో కూడా కరోనా తరువాత చూస్తే దాదాపు అధిక వరకట్నం కోసం వేధింపుల వల్ల విడాకులు తీసుకున్న సంఘటనలు చాలానే ఉన్నాయి, 2. మరొక కారణం చూస్తే అక్రమ సంబంధం 2019, లో ఐపీసీ 497 ను తీసివేయడం జరిగింది, భర్త కానీ భార్య కానీ వేరొకరితో అక్రమ సంబంధం పెట్టుకుంటే అది భర్త కి తెలిసిన బార్యకు తెలిసిన అది కాస్త విడాకులు వరకు వెళ్ళే అవకాశం ఉంది, ఒక సర్వే లో 55 శాతం వరకు పెళ్లి అయిన మహిళలు భర్తలను చిటింగ్ చేస్తున్నారు అని తెలిసింది, 55 శాతం మేర వాళ్ల భర్తలతో అనుకూలంగా లేరని తెలుస్తుంది, ఇలా ఉండటం వల్ల కూడా అది కారణం గా చెప్పవచ్చు, 3.ఆర్థిక ఇబ్బందులు వల్ల కూడా విడాకులు తీసుకునే అవకాశం ఎక్కువ గానే ఉంది, ఎందుకంటే భర్త గాని భార్య కానీ ఇంట్లో ఆర్థికంగా సమస్యలు వస్తే అది కాస్త గొడవగా మరి విడాకులకు దారి తీస్తుంది,ఈ విధంగా కారణాలు చూడవచ్చు.మారుతున్న కాలం: అయితే నేడు ఉన్న ఆధునిక యుగంలో స్వేచ్ఛ ఎక్కువగా పెరిగిపోయింది అది భర్త కి గాని భార్య కి గాని, మనం గమనిస్తే ముప్పై ఏళ్ల క్రితం జంటలను చూస్తే చాలా విలువలతో బ్రతికారు అని తెలుస్తుంది, సమాజంలో విలువలు పోతున్న తరుణంలో నేడు ఉన్న యువతకు మంచి, చెడు తెలియక పోవడం, వివాహ వ్యవస్థ గురించి అవగాహన లేక పోవడం, వల్ల విడాకులు తీసుకునే వారి శాతం పెరిగి పోయింది, నిజానికి ప్రజలు కూడా మారాలి పెళ్లి చేసే ముందు అటు అబ్బాయికి ఆస్తి పాస్తులు చూడటం, జాబ్ ఉందా అనేది కాదు, అబ్బాయి విలువలు కల్గి ఉన్నాడా? రేపు ఆస్తి పోతే అమ్మాయిని చూడగలడా? నేడు ఉన్న తల్లి తండ్రులు అలా ఆలోచన చేయడం లేదు, అని గమనించవచ్చు, పేరుకోసం లక్షలు పోసి కట్నాలు ఇస్తున్నారు ఏడాది తిరగముందే విడాకులకు కోసం వస్తున్నారు ? దాని వల్ల రెండు కుటుంబాలు సామాజికంగా ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది, కాబట్టి యువత గాని, నేడు సమాజం కానీ పెళ్లి విషయంలో, విడాకుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి, ఏదైనా సమస్య వస్తే కూర్చోని మాట్లాడుకోవాలి, పిల్లలకు నచ్చ చెప్పే విధంగా చూడాలి, విడాకులు శరణ్యం అని కాకుండా కలిసుంటే బాగుంటది అని చెప్పాలి,కాబట్టి ప్రతి ఒక్కరూ విడాకులు తీసుకునే ముందు ఆలోచన చేయండి, విడాకుల కానీ కలిసి ఉండగం మేలు. జై హింద్

**కిరణ్ ఫిషర్ అడ్వకేట్, సామాజిక రచయితల సంఘం ,సెల్: 7989381219**

## విరాట్ కోహ్లిపై మండిపడుతున్న
# అభిమానులు, మాజీ క్రికెటర్లు

విరాట్ కోహ్లి తీరు మారలేదు. ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని వేటాడి వికెట్ పారేసుకునే తన బలహీనతను బ్రిస్బేన్ లో జరుగుతున్న మూడో టెస్టులోనూ కొనసాగించాడు. టీమ్ అప్పటికే త్వరగా రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా ఆడాల్సిన కోహ్లి.. ఇలా ఔటవడం అభిమానులు, మాజీ క్రికెటర్లను తీవ్ర అసంతృప్తికి గురి చేస్తోంది. కోహ్లి రిటైరవ్వాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తుండటం గమనార్హం. ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్ లోని గబ్బా స్టేడియంలో జరుగుతున్న మూడో టెస్టులోనూ టీమిండియా కష్టాల్లో పడింది. టాపార్డర్ వైఫల్యం.. కోహ్లి బాధ్యతారాహిత్యమైన షాట్ మ్యాచ్ లో ఆస్ట్రేలియా పైచేయి సాధించేలా చేసింది. దీంతో ఎక్స్ లో రిటైర్అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. విరాట్ కోహ్లితోపాటు కెప్టెన్ రోహిత్ శర్మ రిటైరవ్వాలంటూ ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. మూడో రోజు లంచ్ కు ముందు హేజిల్‌వుడ్ బౌలింగ్ లో ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని వేటాడబోయి విరాట్ కోహ్లి.. వికెట్ కీపర్ కేరీకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అతడు ఇలా ఔటవడం ఇదే తొలిసారి కాదు. చాలా రోజులుగా విరాట్ బలహీనత ఇదే. దానిని అతడు అధిగమించకపోవడంతో ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోహ్లి టెస్టుల్లో నుంచి రిటైర్ కావాల్సిందే అని డిమాండ్ చేస్తున్నారు. ఈ టెస్టులో అతడు కేవలం 3 పరుగులకే ఔటయ్యాడు.విరాట్ కోహ్లి ఔటైన తీరుపై అటు మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, సంజయ్ మంజ్రేకర్ లాంటి వాళ్లు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడాల్సిన అవసరం ఏముందంటూ గవాస్కర్ మండిపడ్డాడు. ఈ మ్యాచ్ లో కామెంటరీ చేస్తున్న అతడు.. విరాట్ ఔటవగానే తన అసహనం వ్యక్తం చేశాడు."ఆ బంతి నాలుగో స్టంప్ పై పడి ఉంటే అర్థం చేసుకునేవాడిని. కానీ చాలా దూరంగా ఉంది. ఏడో, ఎనిమిదో స్టంప్ దగ్గర పడింది. అసలు దానిని ఆడాల్సిన అవసరం లేదు. అతడు చాలా నిరాశ చెంది ఉంటాడు. కోహ్లి కాస్త ఓపిక పట్టి ఉంటే.. రాహుల్ తో కలిసి అలాగే ఆడుతూ ఉంటేవాడు" అని గవాస్కర్



అన్నాడు. రెండో టెస్టులోనూ కోహ్లి ఇలా ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడి వికెట్ పారేసుకున్నాడు. 2004లో సచిన్ టెండూల్కర్ ఇలాగే ఇబ్బంది పడుతున్న సమయంలో ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడకుండా ఎలా తనను తాను నిగ్రహించుకున్నాడో చూసి నేర్చుకోవాలని పలువురు కోహ్లికి సూచిస్తున్నారు. అటు మరో మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ కూడా కోహ్లి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. అతని పేరు ప్రస్తావించకుండా టీమ్ లో కొందరు బ్యాటర్లు పదే పదే ఒకే తప్పును రిపీట్ చేస్తున్నారని, ఈ విషయంలో బీసీసీఐ ఆలోచించి బ్యాటింగ్ కోచ్ పాత్రను పరిశీలించాల్సిన అవసరం ఉందని అతడు స్పష్టం చేశాడు.

## డబ్ల్యూపీఎల్ 2025 వేలంలో
# భారీ ధర పలికిన సిమ్రాన్ షేక్

### 1.90కోట్లతో అత్యధిక ధర పలికిన క్రికెటర్



మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2025 వేలం ఆదివారం బెంగళూరులో ముగిసింది. ఈ వేలంలో 19 మంది ప్లేయర్లని ఫ్రాంఛైజీలు కొనుగోలు చేశాయి. భారత్‌కి చెందిన మిడిలార్డర్ బ్యాటర్ సిమ్రాన్ షేక్ రూ. 1.90కోట్లతో అత్యధిక ధర పలికిన అమ్మాయిగా నిలిచింది. సిమ్రాన్‌ను గుజరాత్ జెయింట్స్ కొనుగోలు చేసింది. వేలంలో అత్యధిక ధరకి అమ్ముడుపోయిన విదేశీ ప్లేయర్‌గా డీండ్రా డాటిన్ (వెస్టిండీస్) నిలిచింది. ఆమెని కూడా గుజరాత్ 1.70 కోట్లకు కొనుగోలు చేసింది. వేలంలో 16 ఏళ్ల కమలిని కూడా మంచి ధర దక్కింది. తమిళనాడుకి చెందిన కమలిని రూ. 10 లక్షల కనీస ధరతో వేలంలోకిరాగా.. ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆఖరి వరకూ పోటీపడిన ముంబయి ఇండియన్స్ రూ. 1.60 కోట్లకి కొనుగోలు చేసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు స్మృతి మంధాన (కెప్టెన్), సబ్బినేని మేఘన, జార్జియా వేర్హామ్, శ్రేయాంక పాటిల్, ఆశా శోభన, సోఫీ డివైన్, రేణుకా సింగ్, కేట్ క్రాస్, కనికా అహుజా, డానీ వ్యాట్, సోఫీ మొలినెక్స్, ఏక్తా బిష్త్, రిచా ఘోష్, ఎలిస్ పెర్రీ, ప్రేమా రావత్, జోషితా వీస్, రాఘవి బిస్త్, జాగ్రావి పవార్. గుజరాత్ జెయింట్స్ జట్టు ఆష్లే గార్డనర్, బెత్ మూనీ (కెప్టెన్), దయాలన్ హేమలత, హర్లీన్ డియోల్, లారా వోల్వార్డ్, షబ్నమ్ షకీల్, తనూజా కన్వర్, ఫోబీ లిచ్ఫీల్డ్, మేఘనా సింగ్, కాష్వీ గౌతమ్, సయాలీ సత్ఘరే, దీంద్ర డాటిన్, సిమ్రాన్ షేక్, డేనియల్ గిబ్సన్, ప్రఖికా నాయక్, ప్రియా మిశ్రా, మన్నత్ కశ్యప్, భారతి ఫుల్మాలి. యూపీ వారియర్స్ జట్టు అలిస్సా హీలీ (కెప్టెన్), అంజలి శ్రావణి, దీప్తి శర్మ, గ్రేస్ హారిస్, కిరణ్ నవగీరే, తహ్లియా మెక్‌గ్రాత్, బృందా దినేష్, సైమా ఠాకూర్, పూనమ్ ఖేమ్నార్, గౌహర్ సుల్తానా, చమరి అథపత్తు, ఉమా ఛెత్రి, రాజేశ్వరి గైక్వాడ్, శ్వేతా సెహ్రావత్, సోఫీ ఎక్లెస్టోన్, క్రాంతి గౌర్, ఆరుషి గోయల్, అలన్నా కింగ్. ముంబై ఇండియన్స్ హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), అమన్జోత్ కౌర్, అమేలియా కెర్, క్లోయి ట్రియోన్, పూజా వస్త్రాకర్, సైకా ఇషాక్, యస్తిక భాటియా, షబ్నిమ్ ఇస్మాయిల్, అమన్దీప్ కౌర్, ఎస్ సజ్నా, కీర్తన్, నదీన్ డి క్లెర్క్, జి కమలిని, సంస్కృతి గుప్తా, అక్షిత మహేశ్వరి, హేలీ మాథ్యూస్, జింటిమణి కలితా, నటాలీ స్కివర్. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఆలిస్ క్యాప్సీ, అరుంధతి రెడ్డి, జెమీమా రోడ్రిగ్స్, జెస్ జొనాసెన్, మారిజానే కాప్, మెగ్ లానింగ్ (కెప్టెన్), మిన్ను మణి, రాధా యాదవ్, షెఫాలీ వర్మ, శిఖా పాండే, నందిని కశ్యప్, ఎన్ చరణి, సారా బ్రైస్, నిక్కీ ప్రసాద్, స్నేహ దీప్తి, తానియా భాటియా, టిటాస్ సాధు, అన్నాబెల్ సదర్లాండ్.

# మూడో టెస్టులో ఒత్తిడిలోకి భారత్ జట్టు

**- తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 51/4 - సింగిల్ డిజిట్‌కే టాప్ ఆర్డర్ పరిమితం**

**- ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులు - 6 వికెట్లతో రాణించిన బుమ్రా**

**- గబ్బా టెస్టుకి వరుణుడు పదే పదే అడ్డంకి**

ఆస్ట్రేలియాతో గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో భారత్ జట్టు ఒత్తిడిలోకి వెళ్లిపోయింది. మ్యాచ్‌లో మూడో రోజైన సోమవారం ఆట ముగిసే సమయానికి భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 51/4తో నిలిచింది. క్రీజులో కేఎల్ రాహుల్ (33 బ్యాటింగ్: 64 బంతుల్లో 4%ఇ%4), రోహిత్ శర్మ (0 బ్యాటింగ్: 6 బంతుల్లో) ఉన్నారు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులు చేయగా.. భారత్ జట్టు ఇంకా 394 పరుగులు వెనకబడి ఉంది. వర్షం, వెలుతురులేమి కారణంగా ఈరోజు దాదాపు రెండు సెషన్ల ఆట తుడిచిపెట్టుకుపోయింది. మ్యాచ్‌లో మూడో రోజైన సోమవారం ఓవర్ నైట్ స్కోరు 405/7తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా జట్టు.. తొలి సెషన్‌లోనే 445 పరుగులకి ఆలౌటైంది. ఆ జట్టులో నిన్న అలెక్స్ క్యారీ 70 పరుగులు చేయగా.. ట్రావిస్ హెడ్, స్టీవ్‌స్మిత్ శతకాలు నమోదు చేసిన విషయం తెలిసిందే. భారత్ బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 6 వికెట్లు, మహ్మద్ సిరాజ్ రెండు, అక్షదీప్, నితీశ్ రెడ్డి చెరో వికెట్ పడగొట్టారు. ఆస్ట్రేలియా ఆలౌట్ తర్వాత మొదటి ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ జట్టుకి ఆరంభం నుంచి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూ వచ్చాయి. యశస్వి జైశ్వాల్ (4), శుభమన్ గిల్ (1), విరాట్ కోహ్లి (3), రిషబ్ పంత్ (9) వరుసగా సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్‌కి చేరిపోయారు. ఒకవైపు వికెట్లు కోల్పోతుండగా.. మరోవైపు వర్షం కూడా టీమిండియాను ఇబ్బంది పెట్టింది. దాంతో క్రీజులోని కేఎల్ రాహుల్ కూడా ఏకాగ్రతతో ఆడటానికి ఇబ్బందిపడుతూ కనిపించాడు. రాహుల్‌తో పాటు ప్రస్తుతం క్రీజులో కెప్టెన్ రోహిత్ శర్మ ఉన్నాడు. కానీ.. గత మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ రోహిత్ శర్మ సింగిల్ డిజిట్ స్కోరుకే ఔటైన విషయం తెలిసిందే. టీమిండియాకు ఫాలో ఆన్ గండం.. ఈ మ్యాచ్‌ను భారత్ డ్రా చేసుకోవాలన్నా.. ఓటమి తప్పించుకోవాలన్నా ముందుగా ఫాలో ఆన్ గండం తప్పించుకోవాలి. అందుకోసం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో కనీసం 246 పరుగులు చేయాలి. ఇప్పటికే 51 పరుగులు చేయడంతో మరో 195 పరుగులు చేస్తే టీమిండియా ఫాలో ఆన్ గండం గట్టెక్కుతోంది. క్రీజులో ఉన్న రోహిత్, కేఎల్ రాహుల్‌తో పాటు తర్వాతి బ్యాటర్లు నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా కీలక ఇన్నింగ్స్ భాగస్వామ్యం నెలకొల్పితేనే ఇది సాధ్యమవుతోంది. ఎందుకంటే టెయిలెండర్లపై నమ్మకం పెట్టుకోలేం. అంతేకాకుండా నాలుగో రోజు పూర్తిగా బ్యాటింగ్ చేస్తేనే.. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి తప్పించుకోగలదు. లేకుంటే మరో ఘోర పరాజయం తప్పదు.

# నిప్పులు చెరిగిన స్టార్క్..

టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్‌ను ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ మరోసారి బోల్తాకొట్టించాడు. గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో రెండో బంతికే పెవిలియన్‌కు చేర్చాడు. తొలి బంతి ఔట్ సైడ్ ఎడ్జ్ తీసుకుని ఫోర్త్ స్లిప్-గల్లీ నుంచి బౌండరీ వెళ్లింది. అయితే రెండో బంతిని ఫ్లిక్ షాట్‌గా బౌండరీ సాధించాలని జైస్వాల్ యత్నించాడు. అది నేరుగా షార్ట్ మిడ్ వికెట్‌లో ఉన్న మిచెల్ మార్ష్ చేతుల్లోకి వెళ్లింది. ఈ సిరీస్‌లో జైస్వాల్‌ను స్టార్క్ ఔట్ చేయడం మూడోసారి. రెండో టెస్టులో జైస్వాల్‌ను తొలి బంతికే ఔట్ చేసిన స్టార్క్ ఈ మ్యాచ్‌లో రెండో బంతికి పెవిలియన్‌కు చేర్చాడు. కాగా, జైస్వాల్ ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ల ముందు తడబడుతున్నాడు. టెస్టుల్లో తొమ్మిది ఇన్నింగ్స్‌ల్లో ఆరు సార్లు లెఫ్టార్మ్ పేసర్లకే వికెట్ సమర్పించుకున్నాడు. 158 బంతుల్లో 17.33 సగటుతో 104 పరుగులు చేసి ఆరు సార్లు వికెట్ కోల్పోయాడు.మరోవైపు మిచెల్ స్టార్క్ తన తర్వాతి ఓవర్‌లోనే మరో వికెట్ సాధించాడు. శుభ్‌మన్ గిల్‌ను బోల్తాకొట్టించాడు. స్టార్క్ వేసిన బంతిని డ్రైవ్‌కు ప్రయత్నించి గల్లీలో ఉన్న మిచెల్ మార్ష్‌కు గిల్ చిక్కాడు. దీంతో టీమిండియా ఆరు పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 117.1 ఓవర్లలో 445 పరుగుల భారీ స్కోరు చేసింది. ట్రావిస్ హెడ్ (152బీ 160 బంతుల్లో, 18 ఫోర్లు), స్టీవ్ స్మిత్ (101బీ 190 బంతుల్లో, 12 ఫోర్లు) శతకాలు సాధించారు. అలెక్స్ కేరీ (70బీ 88 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకం బాదాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఆరు, మహ్మద్ సిరాజ్ రెండు, ఆకాశ్ దీప్, నితీశ్ కుమార్ రెడ్డి చెరో వికెట్ తీశారు. ఓవర్‌నైట్ స్కోరు 405/7తో మూడో రోజు ఆటను ఆరంభించిన ఆసీస్ మరో 40 పరుగులే చేసి చివరి మూడు వికెట్లు కోల్పోయింది.

# టీవీ అంపైర్‌పై నెటిజన్లు తీవ్ర విమర్శలు

## క్రీజును వీడకుండా రజత్ పటీదార్ నిరసన

దేశవాళీ ప్రతిష్టాత్మక టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2024 ఫైనల్లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ముంబై వర్సెస్ మధ్య ప్రదేశ్ మధ్య జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌కు టీవీ అంపైర్‌గా వ్యవహరించిన కేఎన్ అనంతపద్మనాభన్ ఘోర తప్పిదం చేశాడు. ఓ వైడ్ విషయంలో ముంబైకి అనుకూలంగా నిర్ణయాన్ని ప్రకటించాడు. ఈ తప్పిదంపై కన్నెర్ర చేసిన మధ్యప్రదేశ్ కెప్టెన్, ఆర్‌సీబీ బ్యాటర్ రజత్ పటీదార్.. క్రీజును వీడకుండా నిరసన తెలియజేశాడు. మరోసారి టీవీ రిప్లేలను పరిశీలించాలని పట్టు బట్టాడు. దాంతో అనంతపద్మనాభన్ మరోసారి టీవీ రిప్లేలను పరిశీలించి తన నిర్ణయాన్ని మార్చుకొని వైడ్ ఇచ్చాడు. ఈ ఎక్స్‌ట్రా డెలివరీని రజత్ పటీదార్ భారీ సిక్సర్‌గా తరలించాడు. ఈ ఘటన సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశమైంది. టీవీ అంపైర్ అనంతపద్మనాభన్‌పై నెటిజన్లు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో మధ్యప్రదేశ్ ముందుగా బ్యాటింగ్ చేయగా.. ఆఖరి ఓవర్ చివరి బంతిని ముంబై పేసర్ శార్దూల్ ఠాకూర్ స్లోగా.. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ లైన్‌లో వేయగా.. బంతి వైడ్ మార్క్‌ను ధాటి వెళ్లింది. ఈ బంతిని ఆడేందుకు రజత్ పటీదార్ ముందుకు జరిగి బ్యాట్‌ను ఊపాడు. కానీ బంతి కనెక్ట్ కాలేదు. ఆఫ్ సైడ్ మార్క్ బయట బంతి పిచ్ అవ్వడంతో ఫీల్డ్ అంపైర్ వైడ్ ఇవ్వగా.. ముంబై రివ్యూ తీసుకుంది. టీవీ అంపైర్ రిప్లేలను పరిశీలించి వైడ్ కాదని పేర్కొన్నాడు. బ్యాటర్ ముందుకు జరిగాడని చెప్పాడు. కానీ బంతి ఆఫ్ సైడ్ మార్క్ బయట పిచ్ అయ్యిందని, క్లియర్ వైడ్ అంటూ రజత్ పటీదార్.. ఫీల్డ్ అంపైర్లతో వాగ్వాదానికి దిగాడు. క్రీజును వీడకుండా నిరసనను తెలియజేశాడు. దాంతో టీవీ అంపైర్ మరోసారి రిప్లేలను పరిశీలించి వైడ్ అని ప్రకటించాడు. 'క్షమిం చండి.. ఔట్ సైడ్ పాపింగ్ క్రీజు బయట బంతి పిచ్ అయ్యింది. ఇది నేను చూడలేదు.'అని అనంతపద్మనాభన్ వివరణ ఇచ్చాడు. దాంతో మధ్యప్రదేశ్‌కు ఎక్స్‌ట్రా డెలివరీ లభించగా.. ముంబై రివ్యూ కోల్పోయింది.



ఈ ఎక్స్‌ట్రా డెలివరీని రజత్ పటీదార్ సిక్సర్‌గా తరలించాడు. ఈ మ్యాచ్‌లో ముంబై 5 వికెట్ల తేడాతో విజయం సాధించి రెండో సారి ముస్తాక్ అలీ ట్రోఫీని ముద్దాడింది. 2022లో ఆ జట్టు తొలిసారి ఈ టైటిల్‌ను అందుకుంది. ఫైనల్లో ముందుగా బ్యాటింగ్ చేసిన మధ్యప్రదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 174 పరుగులు చేసింది. రజత్ పటీదార్(40 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లతో 81 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో శార్దూల్ ఠాకూర్, రాయ్‌స్టోన్ డయాస్ చెరో రెండు వికెట్లు తీయగా.. అథర్వ అంకోలేకర్, శివమ్ దూబే, సూర్యాన్ష్ షెడ్గే తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ముంబై 17.5 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. సూర్యకుమార్ యాదవ్‌తో పాటు సుర్యాన్ష్ షెడ్గే(15 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 36 నాటౌట్) రాణించాడు. మధ్యప్రదేశ్ బౌలర్లలో త్రిపురేష్ సింగ్(2/34) రెండు వికెట్లు తీయగా.. శివమ్ శుక్లా, వెంకటేశ్ అయ్యర్, కుమార్ కార్తికేయ తలో వికెట్ తీసారు.

# బుమ్రాకు ఇసా గుహ క్షమాపణ

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు అతని అభిమానులకు ఇంగ్లండ్ మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఇసా గుహ క్షమాపణలు చెప్పింది. దురుద్దేశంతో తాను ఆ పదాన్ని ఉపయోగించలేదని స్పష్టం చేసింది. ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్ట్‌లో బుమ్రా ఐదు వికెట్ల ఘనతను అందుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బుమ్రాను కొనియాడుతూ.. ఇసా గుహ 'మోస్ట్ వాల్యుబుల్ ప్రిమేట్'అనే పదాన్ని ఉపయోగించింది. ప్రిమేట్ అనేది చింపాజీ క్యారెక్టర్‌తో తీసిన ఆంగ్ల హాస్య చిత్రం పేరు. దాంతో బుమ్రాను ఇసా గుహ చింపాంజీతో పోల్చిందని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమ య్యాయి. తన తప్పును తెలుసుకున్న ఇసా గుహ.. మూడో రోజు ఆట ఆరంభంలోనే బుమ్రాతో పాటు అతని అభిమానులకు క్షమాపణలు తెలియజేసింది. 'రెండో రోజు ఆటలో కామెంట్రీ చేస్తూ ఓ పదం ఉపయోగించాను. కానీ, అది విపరీత అర్థాలకు దారి తీసింది. ఆ పదం ఉపయోగించడం వల్ల ఎవరైన బాధపడితే క్షమించండి. ఇతరుల గౌరవానికి భంగం కలిగించేలా నేను ఎప్పుడూ మాట్లాడను. నా మాటలు పూర్తిగా వింటే.. బుమ్రాను కొనియాడినట్లు మీకు అర్థమవుతోంది. టీమిండియా ఆటగాళ్లను నేను ఎప్పుడూ తక్కువ చేసి మాట్లాడను. క్రికెట్ కోసం పాటుపడే వారికి కోసం అండగా ఉంటాను. బుమ్రా విషయంలోనూ అతడు సాధించిన ఘనతలను కొనియాడే క్రమంలో తప్పుడు పదం వాడాను. అందుకు మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నా. సౌత్ ఆసియా వారసత్వం కలిగిన నేను ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయలేదని అక్కడి వాళ్లు భావిస్తారని అని ఆశిస్తున్నా. అసాధారణమైన టెస్ట్ మ్యాచ్‌కు ఇలాంటి వ్యాఖలు నష్టం చేయవు.'అని ఇసా గుహ పేర్కొంది. లైవ్ టెలికాస్ట్‌లో క్షమాపణలు చెప్పిన ఇసా గుహను టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి కొనియాడాడు. పొరపాట్లు చేయడం సహజమని, ఉత్కంఠభరితంగా సాగే మ్యాచ్‌లో కొన్నిసార్లు ఇలాంటివి జరుగుతుంటాయని, వాటిని సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించాడు.





# బంగ్లా క్రికెటర్ షకీబ్ అల్ హసన్‌పై ఐసీసీ నిషేధం..

బంగ్లా క్రికెటర్ షకీబ్ అల్ హసన్‌పై అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి నిషేధం విధించింది. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు విదేశీ లీగ్‌లోనూ బౌలింగ్ చేయకుండా ఆంక్షలు విధించింది. షకీబ్ బౌలింగ్ యాక్షన్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లుగా ఐసీసీ గుర్తించింది. నిబంధనల ప్రకారం 15 డిగ్రీల కంటే ఎక్కువగా మోచేయి వంగకూడదు. దాన్ని బౌలింగ్‌గా అంగీకరించరు. గత కొంతకాలంగా లెఫ్టార్మ్ స్పిన్నర్ షకీబ్ బౌలింగ్ యాక్షన్‌పై ఫిర్యాదులు ఉన్నాయి. ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు బౌలింగ్ టెస్ట్ సైతం నిర్వహించింది. ఈ పరీక్షలో షకీబ్ మోచేయి నిబంధనలకు విరుద్ధంగా 15 డిగ్రీల కంటే ఎక్కువగా వంపుతున్నట్లుగా తేలింది. తొలుత అతనిపై ఇంగ్లండ్ బోర్డు నిషేధం విధించింది. ప్రస్తుతం ఐసీసీ సైతం వేటు వేసింది. ఈ విషయాన్ని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సైతం ధ్రువీకరించింది. ఐసీసీ నిషేధం నేపథ్యంలో జాతీయ క్రికెట్‌లో బౌలింగ్ చేయడానికి అనర్హుడని బోర్డు పేర్కొంది. 37 ఏళ్ల షకీబ్ అల్ హసన్ ఓ ఆల్ రౌండర్‌గా ఆ దేశ జట్టుకు సేవలందించాడు. ఇప్పటి వరకు 71 టెస్టులు ఆడాడు. ఇందులో 37 సగటుతో 4,609 పరుగులు చేశాడు. అలాగే, 246 వికెట్లు పడగొట్టాడు. ఇక 247 వన్డేలు ఆడి 7,570 పరుగులు చేయగా.. 317 వికెట్లు కూల్చాడు. 129 టీ20ల్లో 2,551 పరుగులు చేసి.. 149 వికెట్లు తీశాడు.





సోయగం
Soyagam

# బందూక్ చేతబూనిన
# భద్రకాళి

Anushka Shetty

క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రగా రూపొందుతోన్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఘాటి'. రాజీవ్‌రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మాతలు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో ఈ సినిమా రూపొందుతున్నది. ప్రమోషన్‌లో భాగంగా ఇటీవలే గ్లింప్స్‌ని విడుదల చేశారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా విడుదల కానున్నదని మేకర్స్ తెలిపారు.  ఈ సందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్లో చీరకట్టుకొని, చేతిలో తుపాకీతో కొండపై నిలబడి టెర్రిఫిక్ లుక్‌లో కనిపిస్తున్నది అనుష్క. ఆమె శరీరమంతటా చెల్లాచెదురుగా ఉన్న రక్తపు గుర్తులు పాత్రలోని ఉద్వేగాన్ని ఆవిష్కరిస్తున్నాయి. ప్రముఖ తారాగణం నటిస్తున్న ఈ చిత్రానికి కథ: చింతకింది శ్రీనివాసరావు, మాటలు: సాయిమాధవ్ బుర్రా, కెమెరా: మనోజ్‌రెడ్డి కాటసాని, సంగీతం: నాగవెల్లి విద్యాసాగర్, కళ: తోట తరణి.